క్లుప్తంగా

108 హారతులతో సాయినాథుడికి పూజలు



సాయినాథుడికి హారతి ఇస్తున్న భక్తులు

ఖమ్మంగాంధీచౌక్: నగరంలోని రంగనాయకుల గుట్టపైన శ్రీ కృష్ణ సాయి ఆశ్రమంలో మంగళ వారం ప్రత్యేక పూజా కార్యక్రమాలు నిర్వహిం చారు. ఆశ్రమ చైర్మన్ లగడపాటి రామారావు ఆధ్వర్యాన శ్రీ షిర్డీ సాయినాథుడికి ప్రత్యేక అభి షేకం, అలంకరణ, మహానివేదన, అన్నప్రసాద వితరణ, పేదలకు వస్త్రదానం చేశారు. సాయి నాథుడికి 108 హారతులు ఇచ్చారు.

పాలేరు అభ్యర్థిగా సంజీవరావు



బీఫామ్ అందుకుంటున్న సంజీవరావు

రఘునాథపాలెం: మండలంలోని మంచుకొండ గ్రామానికి చెందిన ఎస్సీ, ఎస్టీ, మైనార్టీ మహాసేన పాస్టర్ ఫెలోషిప్ అధ్యక్షుడు మంద సంజీవరావును పాలేరు అభ్యర్థిగా ప్రకటిస్తూ ఇండియన్ క్రిస్టియన్ బోర్డు ఆధ్వర్యాన బీఫామ్‌ను బోర్డు రాష్ట్ర అధ్యక్షుడు జాన్‌మార్క్ అందించారని సంజీవరావు తెలిపారు. ఈ సం దర్భంగా తనకు బీఫామ్ అందించినందుకు వారికి కృతజ్ఞతలు తెలుపుతున్నట్లు చెప్పారు. ఈ కార్యక్రమంలో జీవరత్నం, ఇమ్మానియేలు, నరేశ్ తదితరులు పాల్గొన్నారు.

ఓటరు నమోదుపై అవగాహన

ఖమ్మం మయూరిసెంటర్: ఖమ్మం అజీజ్‌గ ల్లీలో ముమ్‌మెంట్ ఫర్ పీస్ అండ్ జస్టిస్ (ఎం పీజే) ఆధ్వర్యాన మంగళవారం సంఘ జిల్లా అధ్యక్షుడు షేక్ ఖాసీం సమక్షంలోఓటరు నమో దుపై అవగాహన కార్యక్రమాన్ని నిర్వహిం చారు. రాష్ట్ర ప్రధాన కార్యదర్శి సలీం అల్‌హిం ద్, కోశాధికారి అహ్మద్ హమీదుద్దిన్ షకీల్ పాల్గొని ఓటు విలువ గురించి ప్రజలకు వివ రించారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఉపాధ్యక్షు డుఎండీ.జహీర్, ఎం.ఎ.గఫార్, సతీష్, అజీజ్, గఫార్, రాజారావు, ఖాజామోహినుద్దీన్, హుస్సైన్‌మియా, నాగుల్‌మీరా, నరేశ్, గౌస్ తదితరులు పాల్గొన్నారు.

విద్యతోనే బంగారు భవిష్యత్

కామేపల్లి: విద్యతోనే బంగారు భవిష్యత్ సాధ్య మని బాసిత్‌నగర్ ఎంప్లాయీస్ అసోసియేషన్ అధ్యక్షుడు జాజిరి గిరిధర్‌సింగ్ అన్నారు. పదో తరగతి ఫలితాల్లో మండల స్థాయిలో ప్రథమ, ద్వితీయ స్థానాలు సాధించిన నునావత్ నవ్యకు రూ.10 వేలు, బానోత్ హారికకు రూ.5 వేలు నగదు ప్రోత్సాహకాన్ని అసోసియేషన్ ఆధ్వర్యాన మంగళవారం అందజేశాక మాట్లాడారు. ఈ కార్యక్రమంలో ప్రధాన కార్య దర్శి బాదావత్ శ్రీను, రాందాస్, భద్రు, హరిదాస్, ఉపేందర్, చందర్, రాజేష్, శ్రీను తదితరులు పాల్గొన్నారు.

బీసీ జేఏసీని బలపరిచే వారినే గెలిపించాలి



సమావేశంలో మాట్లాడుతున్న రామారావు

ఖమ్మం మయూరిసెంటర్: బీసీ జేఏసీని బలప రిచే అభ్యర్థులను గెలిపించి రాజకీయాల్లో కొత్త ఒరవడిని సృష్టించాలని బీసీ జేఏసీ జిల్లా గౌరవ అధ్యక్షుడు పాల్వంచ రామారావు పేర్కొన్నారు. మంగళవారం సంఘం కార్యాల యంలో జరిగిన సమావేశంలో ఆయన మాట్లా డుతూ.. డబ్బులు పంచేవారికి ఓట్లు వేయొద్దని ప్రజలకు సూచించారు. కాంగ్రెస్, బీఆర్ఎస్ నాయకులు పోటీలు పడి మరీ బలవంతంగా పార్టీ కండువాలు కప్పుతూ రాజకీయ విలువ లను పూర్తిగా దిగజార్చారని అన్నారు. సుదీర్ఘం గా అనేక పార్టీలు మారుతూ రాజకీయాల్లో కొత్త వారికి అవకాశాలు రాకుండా అడ్డుపడుతున్నా రని ఆందోళన వ్యక్తం చేశారు. ఈ సమావేశంలో జిల్లా అధ్యక్ష, కార్యదర్శులు చిట్టోజు రమేశ్, టీవీ రాజు, గుండ్లపల్లి శ్రీనివాస్, వెంక టరామయ్య తదితరులు పాల్గొన్నారు.

నగరంలో సినిమాలు

తిరుమల	లియో
వినోద	భగవంత్ కేసరి
సాయిరాం	భగవంత్ కేసరి
ఆదిత్య	మ్యాడ్
శ్రీనివాస	టైగర్, భగవంత్ కేసరి
సుందర్	గణపత్


- ఖమ్మంగాంధీచౌక్



ఖమ్మంగాంధీచౌక్: శ్రీ స్తంభాద్రి లక్ష్మీనరసింహ స్వామి దేవస్థానంలో ధనలక్ష్మి అవతారంలో..



నేలకొండపల్లిలో ఉత్సవ విగ్రహాల ఊరేగింపు



ఖమ్మంగాంధీచౌక్: శ్రీ మహిషాసురమర్దిని అవతారంలో అమ్మవారు



ఖమ్మంగాంధీచౌక్: విద్యుత్ కాంతులతో.. శ్రీ కన్యకా పరమేశ్వరి దేవస్థానం

తల్లీ.. నీకు ప్రణమిల్లీ..

ముగిసిన దేవీ నవరాత్రోత్సవాలు.. వైభవంగా విజయదశమి

చెడుపై మంచి సాధించిన విజయానికి ప్రతీకగా నిర్వహించే దసరా పండుగను జిల్లా వ్యాప్తంగా ప్రజలు అంగరంగ వైభవంగా జరుపుకున్నారు. అలాగే, తొమ్మిది రోజుల పాటు విశేష పూజలు అందుకున్న శ్రీదేవి శరన్నవరాత్రోత్సవాలు ముగిశాయి. ఈసందర్భంగా పలు ప్రాంతాల్లో రావణ వధ ఏర్పాటుచేయగా, భక్తులు పెద్దసంఖ్యలో హాజరయ్యారు. ఆలయాల్లో జమ్మిచెట్టుకు పూజలు చేసి కోర్కెల కాగితాలు కట్టారు. ఇక పలుచోట్ల ప్రతిష్ఠించిన అమ్మవారి విగ్రహాల వద్ద అన్నదానం నిర్వహించాక పురవీధుల్లో డీజేలు, డప్పువాయిద్యాలతో ఊరేగింపుగా తీసుకెళ్లి జలాశయాల్లో నిమజ్జనం చేశారు. - సాక్షి నెట్‌వర్క్



ఖమ్మంరూరల్: సాయిగణేశ్‌నగర్‌లో పూజలో పాల్గొన్న పొంగులేటి ప్రసాద్‌రెడ్డి



ఖమ్మంమయూరిసెంటర్: మమత ఆస్పత్రి క్యాంపస్‌లో ఆయుధ పూజలో మంత్రి పువ్వాడ అజయ్‌కుమార్



ఖమ్మంక్రైం: పోలీస్ హెడ్ క్వార్టర్స్‌లో నిర్వహించిన ఆయుధ పూజలో పాల్గొన్న సీపీ విష్ణుఎస్‌వారియర్ దంపతులు



కామేపల్లి: ముచ్చర్లలో అన్నదానాన్ని ప్రారంభిస్తున్న సర్పంచ్ లూసీ



ఖమ్మంమయూరిసెంటర్: ప్రకాశ్‌నగర్‌లో అన్నదానాన్ని ప్రారంభిస్తున్న మేయర్ నీరజ



తిరుమలాయపాలెం: పోలీస్‌స్టేషన్‌లో ఆయుధ పూజ చేస్తున్న ఎస్సై వరాల శ్రీనివాస్



కూసుమంచి: ఆయుధపూజలో పాల్గొన్న సీఐ జితేందర్‌రెడ్డి, ఎస్సై రమేశ్‌కుమార్



ఖమ్మంగాంధీచౌక్: భక్తులకు హారతినిస్తున్న అర్చకుడు



తిరుమలాయపాలెం: జల్లెపల్లిలో నిర్వహించిన దసరా వేడుకల్లో పాల్గొన్న భక్తులు



ఖమ్మంగాంధీచౌక్: శ్రీ వాసవీ కన్యకా పరమేశ్వరి దేవాలయంలో జమ్మి చెట్టుకు పూజలు



ఖమ్మంగాంధీచౌక్: ట్రంక్ రోడ్డులో శ్రీవాసవీ కన్యకాపరమేశ్వరి దేవాలయంలో శమీ పూజ..



ఖమ్మంగాంధీచౌక్: అమ్మవారి దర్శనానికి క్యూ లైన్లలో వస్తున్న భక్తులు



ఖమ్మంగాంధీచౌక్: వర్తక సంఘం భవనంలో జమ్మిచెట్టుకు కోర్కెల కాగితాలను కట్టిన వ్యాపారులు

కాంగ్రెస్‌లో పలువురి చేరిక

ఖమ్మంవన్‌టౌన్: మాజీ మంత్రి తుమ్మల నాగేశ్వర రావు సమక్షాన పలువురు కాంగ్రెస్ పార్టీలో చేరారు. నగరంలోని దాసాంజనేయ స్వామి టెంపుల్ చైర్మన్ మదూరి సైదారావు, వివిధ డివిజన్ల నాయకులు ఎస్‌కె.జానీమియా, రావూరి సైదుబాబు ఆధ్వర్యాన సుమారు 300 మంది కాంగ్రెస్‌లో చేరగా వారికి మజీ మంత్రి తుమ్మల కాంగ్రెస్ కండువాలు కప్పి ఆహ్వానించారు. పార్టీలో చేరిన వారిలో బీఆర్ఎస్‌కు చెందిన సంక్రాంతి నాగేశ్వరరావు, యనిగండ్ల నాగే శ్వరరావు, పత్తిపాటి వీరభద్రం, చల్లగుండ్ల నాగేశ్వ రరావు, మామిళ్లపల్లి నాగేశ్వరరావు, మందా శ్రీనివాస్, కత్తి శ్రీను, గుండె నాగరాజు, మంద బాలయేసు, నల్లగట్ల శ్రీను, తుంగ నాగేశ్వరరావు, బానోత్ తారాదేవి ఉన్నారు.



కాంగ్రెస్‌లో చేరిన వారితో మాజీ మంత్రి తుమ్మల

నేతల మద్దతు కోరిన తుమ్మల...

మాజీ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు సోమ, మం గళవారాల్లో ఖమ్మం నగరంలో విస్తృతంగా పర్యటిం చారు. ఈ సందర్భంగా కాంగ్రెస్ నాయకులు మానుకొండ రాధాకిశోర్, రాయల నాగేశ్వరరావుతో పాటు మద్దిని నరేష్, మిట్టపల్లి జగదీష్, ఎస్‌కె.పా షా, కాళీప్రసాద్, కొప్పెర జానసీరాములు, పఠాని నాగేశ్వరరావు, పోలాస్ శ్రీనివాస్, రేఖల భాస్కర్, సయ్యద్ లతీఫ్, సయ్యద్ ఉమర్ తదితరులను కలిసి తన అభ్యర్థిత్వానికి మద్దతు ఇవ్వాలని కోరారు. అలాగే, 46వ డివిజన్‌లో తొలిదశ ఉద్యమకారుడు అర్వపల్లి విద్యాసాగర్, 14వ డివిజన్ డివిజన్ పార్క్ అపార్ట్‌మెంట్‌లో మద్దిని నరేష్ ఆధ్వర్యాన ఏర్పాటు చేసిన ఆత్మీయ సమ్మేళనాల్లో కూడా తుమ్మల పాల్గొ న్నారు. ఈకార్యక్రమాల్లో మాజీ ఎమ్మెల్సీ బాలసాని లక్ష్మీనారాయణ, కార్పొరేటర్ కమర్తపు మురళి, దుద్దుకూరి వెంకటేశ్వర్లు, దీపక్ చౌదరి, ఖాదర్ బాబా, చావా నారాయణరావు, రమేష్‌గౌడ్ పోట్ల వీరేందర్, జంగం భాస్కర్, యలగొండల స్వామి, వడ్డెబోయిన నర్సింహారావు, పోట్ల వీరేందర్, ఏపూరి రామారావు తదితరులు పాల్గొన్నారు.

భైరవునిపల్లిలో 50 కుటుంబాలు..

నేలకొండపల్లి: మండలంలోని భైరవునిపల్లిలో బీఆర్ఎస్ పార్టీకి చెందిన ఎంపీటీసీ మరికంటి ఉమారాణితో పాటు 50 కుటుంబాలు పార్టీకి రాజీనామా చేసి పొంగులేటి ప్రసాద్‌రెడ్డి సమక్షం లో కాంగ్రెస్‌లో చేరారు. మంగళవారం రాత్రి గ్రామంలో భారీ ర్యాలీ నిర్వహించాక వీరికి పార్టీ కండువా కప్పి సాదరంగా ఆహ్వానించారు. అనం తరం చెరువుమాధారంలోనూ ర్యాలీ తీశారు. ఈ కార్యక్రమంలో పార్టీ నాయకులు శాఖమూరి రమేశ్, నెల్లూరి భద్రయ్య, చెరువు స్వర్ణ, మరికం టి రమేశ్, కె.నరేశ్ తదితరులు పాల్గొన్నారు.



ఎంపీటీసీకి కండువా కప్పి ఆహ్వానిస్తున్న ప్రసాద్‌రెడ్డి

పొన్నేకల్ మాజీ సర్పంచ్ మృతి

కామేపల్లి: పొన్నేకల్ మాజీ సర్పంచ్ బర్లగూడెం గ్రామానికి చెందిన బానోత్ తులసి(60) గత కొద్ది రోజులుగా అనారోగ్యంతో బాధపడుతూ సోమ వారం రాత్రి మృతి చెందారు. ఆమె మృతదేహానికి కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు గింజల నరసిం హారెడ్డి, ఎంపీటీసీ రాంరెడ్డి జగన్నాథరెడ్డి, మాలోత్ శంకర్‌నాయక్, ఉపసర్పంచ్ బాబునాయక్, భూక్యా బాలునాయక్, వల్లభనేని అప్పారావు, బానోత్ చిన్న నాయక్ తదితరులు పూలమాలలు వేసి నివాళుల ర్పించాక కుటుంబ సభ్యులను ఓదార్చారు.

రసవత్తరంగా క్రీడా పోటీలు...

నేలకొండపల్లి/రఘునాథపాలెం/ఖమ్మంరూరల్: మండలాల్లోని పలు గ్రామాల్లో దసరా పండుగను పురస్కరించుకొని సోమవారం వివిధ రకాల పోటీ లను నిర్వహించి విజేతలకు బహుమతులు అంద జేశారు. ఈ నేపథ్యాన నేలకొండపల్లి మండలం చెరువుమాదారంలో మండలం లోని చెరువుమా దారం లో అంకమ్మ తల్లి యూత్ ఆధ్వర్యాన నిర్వ హించిన క్రికెట్ టోర్నమెంట్‌లో మంగాపురంకు చెం దిన చెన్నస్టార్ జట్టు విజేతగా నిలిచింది. అలాగే రఘునాథపాలెం మండలం సూర్యతండాలో సూర్యతండ అబ్దుల్ కలాం యూత్ అసోసియేషన్, నేషన్స్ ఫస్ట్ హ్యూమన్ చైన్ ఫౌండేషన్ చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యాన క్విజ్, రీడింగ్, రైటింగ్, రన్నింగ్ వంటి తదితర పోటీలు నిర్వహించి బహుమతులు అందజేసినట్లు కలాం యూత్ అసోసియేషన్ వాలం టీర్ ఆంగోతు శివలాల్ తెలిపారు. అదేవిధంగా ఖమ్మంరూరల్ మండలం కామంచికల్ గ్రామంలో కామ్రేడ్ ప్రతాపనేని సత్యనారాయణ ఏడో వర్ధంతి సందర్భంగా డీవైఎఫ్ఐ వ్యవసాయ కార్మిక సంఘం మహిళా సంఘం గ్రామ కమిటీల ఆధ్వర్యాన క్రికెట్, కబడ్డీ పోటీలు నిర్వహించి విజేతలకు బహు మతులు అందజేసినట్లు వ్య.కా.సం. జిల్లా ఉపాధ్య క్షుడు ప్రతాపనేని వెంకటేశ్వర్లు తెలిపారు.



ఖమ్మంరూరల్: క్రికెట్ పోటీల్లో విజేతగా నిలిచిన కామంచికల్ జట్టుతో నిర్వాహకులు

బీజేపీ, బీఆర్ఎస్ రెండూ ఒక్కటే...



సమావేశంలో మాట్లాడుతున్న శంకర్‌రావు

ఖమ్మంరాపర్తినగర్: తెలంగాణలో బీజేపీ, బీఆర్ఎస్ రెండు పార్టీలు ఒకే తోవకు చెందిన వని, రాబోయే అసెంబ్లీ ఎన్నికల్లో ఈ రెండు పార్టీలను ఓడించి ప్రజలు తగిన బుద్ధి చెబుతారని తెలంగాణ జన సమితి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి గోపగాని శంకర్‌రావు అన్నారు. మంగళవారం ఆ పార్టీ జిల్లా కన్వీనర్ వి.బాబు అధ్యక్షతన నిర్వహించిన తెలంగాణ జన సమితి పార్టీ జిల్లా కమిటీ సమావేశంలో ఆయన మాట్లాడారు. తెలంగాణ సమాజం భవిష్యత్‌ను దృష్టిలో ఉంచుకొని తెలంగాణ జనసమితి రాబోయే ఎన్నికల్లో తెలంగాణ ఉద్యమకారులు, ప్రజాసంఘాలు, కలిసొచ్చే శక్తులను కలుపుకొని ముందుకు పోతుందని, ఉమ్మడి ఖమ్మం జిల్లాలో విస్తృతంగా పర్యటిం చి సమాజాన్ని మేల్కొల్పుతుందని ఆయన పేర్కొన్నారు. ఈ సమావేశంలో జిల్లా నాయకు లు ఎస్‌కె.సర్దార్, జంగిజల్లి రవి, లోడంగి సత్య నారాయణ, బి.ప్రసాద్, కె.డేవిడ్, ఎస్.బాబు తదితరులు పాల్గొన్నారు.

బీసీలను ఓటు బ్యాంక్‌గా చూస్తున్నారు...

ఖమ్మంమయూరిసెంటర్: ఉమ్మడి జిల్లాలో బీసీలను మాజీ మంత్రి తుమ్మల నాగేశ్వర రావు కేవలం ఓటు బ్యాంక్‌గా చూస్తున్నారని బీఆర్ఎస్ నాయకుడు ఉప్పల వెంకటరమణ అన్నారు. మంగళవారం బీఆర్ఎస్ జిల్లా కార్యా లయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావే శంలో ఆయన మాట్లాడారు. బీసీలను 1983 మొదలు 2014 వరకు ఒక్క బీసీనైనా ఎమ్మెల్యే గా చేశారా అని తుమ్మలను ప్రశ్నించారు. ఖమ్మంలో బాలసాని లక్ష్మీనారాయణ పోటీలో ఉండగా.. లేనిపోని రోగం ఉందని ప్రచారం చేసి, ఆయనకు ఓట్లు వేయకుండా చేశారని, తుమ్మల ఎక్కడికి వచ్చినా బీసీలు నిలదీయా లని పిలుపునిచ్చారు. ఈ సమావేశంలో పార్టీ నాయకులు చిత్తారు సింహాద్రి యాదవ్, డోకు పర్తి సుబ్బారావు, జక్కుల లక్ష్మయ్య తదితరు లు పాల్గొన్నారు.



సమావేశంలో మాట్లాడుతున్న ఉప్పల వెంకటరమణ

గోళ్లపాడులో జరిగింది అభివృద్ధే..

- బలవంతంగా కండువాలు కప్పడం సిగ్గుచేటు
- ఆత్మీయ సమ్మేళనంలో మంత్రి పువ్వాడ

ఖమ్మంమయూరిసెంటర్: జిల్లా కేంద్రంలో గోళ్ల పాడు ఛానల్ పనుల్లో అవినీతి జరిగిందంటున్న వారు.. అక్కడ అభివృద్ధి మాత్రమే జరిగిందనే విష యాన్ని గుర్తించాలని రాష్ట్ర మంత్రి పువ్వాడ అజయ్‌కుమార్ సూచించారు. నగరంలోని 28వ డివిజన్ ప్రకాశ్‌నగర్‌లో కోడి లింగయ్య ఆధ్వర్యాన ఏర్పాటుచేసిన ఆత్మీయ సమ్మేళనంలో పువ్వాడ మాట్లాడారు. గోళ్లపాడు ఛానల్ ఆధునికీకరణతో ప్రభుత్వానికే రూ.కోట్ల విలువైన భూమి లభించిం దని, ఈ విషయంలో అవినీతి జరిగితే నిరూపిం చాలని డిమాండ్ చేశారు. నాడు జై తెలంగాణ అంటే క్షేత్ర జేసి ఉద్యమకారులపై లాఠీ దెబ్బల వర్షం కురిపించిన నేతుల ఇప్పుడు తెలంగాణ సమాజంపై ప్రేమ ఉన్నట్టు వ్యవహరిస్తున్నారని విమర్శించారు. ఇళ్లలో బలవంతంగా జొరబడి కండువాలు కప్పి అసత్య ప్రచారం చేయడం సిగ్గుచేటని తెలిపారు. కరోనా సమయంలో ప్రతీ డివిజన్‌లో తిరిగి ప్రజల క్షేమ సమాచారం తెలుసుకున్నానని, తనకు రెండు సార్లు కరోనా వచ్చినా విశ్రమించలేదని పువ్వాడ తెలిపారు. అభివృద్ధి కళ్ల ముందు కనిపిస్తున్న నేప థ్యాన వచ్చే ఎన్నికల్లోనూ ఆశీర్వదించాలని కోరారు.ఈ సమావేశంలో బీఆర్ఎస్ నగర అధ్యక్షుడు పగడాల నాగరాజు, డీసీసీబీ చైర్మన్ కూరాకుల నాగ భూషణం, కార్పొరేటర్ గజ్జెల లక్ష్మి తదితరులు పాల్గొన్నారు. కాగా, ఐఎన్‌టీయూసీ నాయకుడు గాదె మోహన్‌రెడ్డిని మంత్రి పువ్వాడ అజయ్‌కుమార్ మర్యాదపూర్వకంగా కలవగా నాయకులు సరిపుడి సతీష్, హరిందర్‌రెడ్డి, జాబిశెట్టి శ్రీనివాసరావు పాల్గొ న్నారు. ఇక ఇటీవల కాంగ్రెస్‌లో చేరిన రఘునాథపా లెం మండలానికి చెందిన పలు గ్రామాల సర్పంచ్‌లు తిరిగి బీఆర్ఎస్‌లో చేరగా మంత్రి పువ్వాడ అజయ్ వారికి కండువాలు కప్పారు. అలాగే, 24వ డివిజన్‌కు చెందిన రిటైర్డ్ ఎస్ఐ ఉబ్బలపల్లి నర్సింహారావు, వారి కుమార్తె ఉబ్బలపల్లి నిరోషా మంత్రి పువ్వాడ సమక్షాన బీఆర్ఎస్‌లో చేరారు.



మాట్లాడుతున్న మంత్రి అజయ్‌కుమార్

పేదలకు వస్త్రాలు అందజేత

ఖమ్మంగాంధీచౌక్: నగరంలోని గాంధీచౌక్ ప్రాం తంలో గల వరప్రదాత షిర్డీసాయి మందిరంలో దసరా పండుగ సందర్భంగా సౌత్ ఇండియా షాపిం గ్ మాల్ సహకారంతో మందిర చైర్మన్ వేములపల్లి వెంకటేశ్వరరావు ఆధ్వర్యాన పేదలకు మంత్రి పువ్వాడ అజయ్‌కుమార్ ఉచితంగా వస్త్రాలను పం పిణీ చేశారు. మంత్రి బాబాను దర్శించుకుని ఆశీర్వాదం తీసుకున్నాక సుమారు 500 మందికి వస్త్రాదానంతో పాటు మూడు వేల మందికి అన్న దానం చేశారు. ఈ కార్యక్రమంలో సెక్రటరీ అర్వప ల్లి నిరంజన్, కోశాధికారి కురువెళ్ల వెంకటజగన్ మోహన్‌రావు తదితరులు పాల్గొన్నారు.

బీఆర్ఎస్‌లో చేరిక..

ఖమ్మంరూరల్: మండలంలోని సాయిగణేశ్‌నగర్ లో గల క్యాంప్ కార్యాలయంలో నేలకొండపల్లి మండలం కొత్తకొత్తూరుకు చెందిన పలువురు బీఆర్ఎస్ పార్టీలో చేశారు. పార్టీలో చేరిన వార్డు మెంబర్ దేవశెట్టి రాము, అజయ్‌కుమార్, ముర ళి, భద్రయ్య, వెంకటేశ్, రఘుసింగ్, ప్రవీణ్, నాగరాజులకు ఎమ్మెల్యే కందాళ ఉపేందర్‌రెడ్డి, ఎమ్మెల్సీ తాతా మధు పార్టీ కండువా కప్పి సాదరంగా ఆహ్వానించారు.



బీఆర్ఎస్‌లో చేరిన వారితో ఎమ్మెల్యే కందాళ ఉపేందర్‌రెడ్డి

అభివృద్ధి, సంక్షేమానికే ప్రజల ఓటు

ఖమ్మంమయూరిసెంటర్: గడిచిన నాలుగేళ్ల కాలం లో మంత్రిగా పువ్వాడ అజయ్‌కుమార్ చేసిన అభి వృద్ధి, అర్హులకు అందించిన సంక్షేమ పథకాలకే ప్రజలు మళ్లీ ప్రజలు పట్టం కట్టనున్నారని బీఆర్ ఎస్ నగర అధ్యక్షుడు పగడాల నాగరాజు తెలిపారు. ఖమ్మంలోని బీఆర్ఎస్ జిల్లా కార్యాలయంలో మం గళవారం ఆయన విలేకరులతో మాట్లాడుతూ ఖమ్మంలో పోటీ చేయబోయే ప్రతిపక్ష అభ్యర్థి, ఆయన అనుచరులకు అభివృద్ధి, సంక్షేమంపై మాట్లాడడానికి ఏమి లేక వ్యక్తిగత విమర్శలు చేస్తు న్నారని చెప్పారు. ఇప్పటి వరకు కాంగ్రెస్ అభ్యర్థిగా తుమ్మల నాగేశ్వరరావు పేరు ప్రకటించకని నేప థ్యాన ఆయనను చూస్తుంటే జాలి వేస్తుందన్నారు. బీఆర్ఎస్ నుండి ఇప్పటివరకు ముగ్గురు కార్పొరే టర్లు తప్ప ఒక నాయకుడు, కార్యకర్త వెళ్లలేదని తెలిపారు. కొత్త బస్టాండ్ నిర్మాణంలో అవినీతి జరిగిందని ఆరోపిస్తున్న వారు విజిలెన్స్‌కు ఫిర్యాదు చేసుకోవచ్చే తప్ప అసత్య ప్రచారాలను సహించేది లేదన్నారు. బీఆర్ఎస్ నాయకులు జీవన్‌కుమార్, తాజుద్దీన్, షకీనా మాట్లాడుతూ వచ్చే ఎన్నికల్లో నగర ప్రజలంతా బీఆర్ఎస్ వైపే ఉంటారని, మం త్రి పువ్వాడ మరోసారి అత్యధిక మెజార్టీతో గెల వడం ఖాయమని తెలిపారు. ఈ సమావేశంలో నాయకులు గొల్లపూడి హరికృష్ణ, జక్కుల లక్ష్మయ్య, మహేష్, నరేష్, శంకర్‌రావు, పాల్వంచ కృష్ణ తదిత రులు పాల్గొన్నారు.



సమావేశంలో మాట్లాడుతున్న నాగరాజు